# డివిజన్లపై ఉత్కంఠ

ముగిసిన అభ్యంతరాల పరిశీలన • ప్రభుత్వానికి చేరిన ముసాయిదా • రెండు రోజుల్లో తుది జాబితా విడుదల

కార్పొరేషన్, జూన్ 18: కరీంనగర్ నగరపాలక సంస్థ డివిజన్ల పునర్విభజనపై నగర నాయకుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. ఈ నెల 11 వరకు అభ్యంతరాలు రాగా, వీటిపై నగరపాలక అధికారులు నెల 16 వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. బుధవారం నాటికి కసరత్తులన్నింటినీ పూర్తి చేసిన నగరపాలక అధికారులు జాబితాను కలెక్టర్‌కు అందించగా, ఆమె సమక్షంలో మరోసారి పరిశీలన అనంతరం సీడీఎంఏకు పంపించారు. ఈనెల 21న రాష్ట్ర ప్రభుత్వం తుది జాబితాను విడుదల చేయనున్నది. ఈ క్రమంలో ఆయా డివిజన్ల సరిహద్దులకు సంబంధించి నగరపాలక సంస్థలో జోరుగా చర్చలు సాగుతున్నాయి.

**మార్పులు చేర్పులపై ఉత్కంఠ**

నగరపాలక సంస్థ పరిధిలో ముసాయిదాపై అభ్యంతరాలు వెల్లువెత్తగా, డివిజన్ల సరిహద్దుల్లో ఏ మేరకు మార్పులు చేర్పులు జరిగాయన్న విషయంలో సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. ఈ విషయంలో ఎవరికి వారుగా అంచనాలు వేసుకుంటున్నారు. నగరపాలక కార్యాలయంలో ఏ ఇద్దరు కలిసినా ఇప్పుడు డివిజన్ల విభజనపైననే జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఈ డివిజన్ల విభజన విషయంలో అధికారులు అత్యంత గోప్యతను పాటిస్తుండడం అందరిలోనూ మరింత ఆసక్తి రేపుతున్నది.

## ప్రభుత్వానికి చేరిన డివిజన్ల పునర్విభజన ముసాయిదా

కార్పొరేషన్, జూన్ 18: కరీంనగర్ నగరపాలక సంస్థ డివిజన్ల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేసి ముసాయిదాను కలెక్టర్ పమేలా సత్పతి ఆమోదంతో ప్రభుత్వానికి పంపించినట్లు నగర కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 66 డివిజన్ల పునర్విభజన ముసాయిదాపై నగర ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలను టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో డివిజన్ల వారీగా క్షేత్ర స్థాయిలో పరిశీలించామని పేర్కొన్నారు. తుది డ్రాఫ్ట్‌ను కలెక్టర్ ఆమోదానికి పంపించి.. మరోసారి కలెక్టర్ సమక్షంలో అధికారులతో కలిసి అభ్యంతరాలు, సూచనలపై సుదీర్ఘంగా చర్చించి డ్రాఫ్ట్ పూర్తి చేశామని తెలిపారు. అనంతరం ముసాయిదాను కలెక్టర్ అనుమతితో ప్రభుత్వానికి (సీడీఎంఏ)కు పంపించినట్లు పేర్కొన్నారు.

# మత్తు పదార్థాలపై ఉక్కుపాదం

133.8 కిలోల గంజాయి దహనం • మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు • నార్కోటిక్ సెల్ ఏర్పాటు • కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



గంజాయి దహనాన్ని పరిశీలిస్తున్న సీపీ గౌష్ ఆలం

కరీంనగర్, జూన్ 18 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లాలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న 133.8 కిలోల గంజాయిని సీపీ గౌష్ ఆలం డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ సమక్షంలో మానకొండూర్ మండలం ఈదులగట్టెపల్లిలోని వెంకటరమణ ఇన్సినేటర్‌లో బుధవారం పోలీసులు దహనం చేశారు. అలాగే కరీంనగర్‌లోని 1వ పోలీసు స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని, నార్కోటిక్ జాగిలంలియోతో జిల్లా కేంద్రంలో తనిఖీలు కూడా చేపట్టినట్లు వెల్లడించారు. బుధవారం బస్టాండ్‌లో, పార్సిల్ కార్యాలయాల్లో కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, హాస్టళ్లు, అనుమానిత ఇండ్లల్లో ఎస్ఐ రాజన్నతోపాటు తమ పోలీసులు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలపట్ల ప్రజలు అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీపీ కోరారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని, కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో ఏసీపీలు వేణుగోపాల్, విజయ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు పుల్లయ్య, సంజీవ్, రజినీకాంత్, ఇన్సినేటర్ ప్లాంట్‌కు చెందిన తిరుపతి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2 నుంచి బీఎల్‌వోలకు శిక్షణ

కార్పొరేషన్, జూన్ 18: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వచ్చే నెల 2 నుంచి 17 వరకు మున్సిపాలిటీలోని బీఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనిని అనుసరించి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లోని బీఎల్‌వోలకు శిక్షణ అందించేందుకు మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

***ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు***

నగరపాలక సంస్థలో ఎల్ఆర్ఎస్‌పై 25 శాతం రాయితీ పథకాన్ని ఈ నెల 30 వరకు పొడిగిస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో సూచించారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

చిగురుమామిడి, జూన్ 18: ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నదని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సూచించారు. బుధవారం మండలంలోని రామంచ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులో ఆర్డీవో మహేశ్వర్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. కాగా, రామంచలో 154 దరఖాస్తులు రైతుల నుంచి వచ్చాయని తహసీల్దార్ రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు అరుణ్ కుమార్, తారాదేవి, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో వైద్యంపై నిర్లక్ష్యం: మాజీ ఎమ్మెల్యే సుంకె

చొప్పదండి, జూన్ 18: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యరంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఫలితంగా గత బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరతపై డీఎంఈలు, హెల్త్ సెక్రటరీలు తమ ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఎన్ఎంసీ నోటీసులు ఇవ్వడం ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనం అని విమర్శించారు. ప్రజారోగ్యం, నిరుపేద మెడికల్ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ విషయంలో ప్రభుత్వం ఆలస్యంగా మేల్కొని కమిటీలు వేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. పరిపాలనను ముఖ్యమంత్రి గాలికి వదిలేశారని, ప్రతీకార రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

***బాధిత కుటుంబానికి రవిశంకర్ పరామర్శ***

గంగాధర, జూన్ 18: మండలంలోని బూరుగుపల్లికి చెందిన గాజుల ఆంజనేయులు అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. ఆంజనేయులు మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు సాగి మహిపాల్‌రావు, దూలం శంకర్‌గౌడ్, గడ్డం స్వామి, గ్రామస్తులు ఉన్నారు.

## ఉద్యోగుల హాజరుశాతం ఎప్పటికప్పుడు నమోదు చేయాలి

కలెక్టరేట్, జూన్ 18 : గిరిజన వసతిగృహాలు, గురుకులాలు, ఏకలవ్య విద్యాసంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల హాజరుశాతం ఎప్పటికప్పుడు ఎస్ఆర్ఎస్ యాప్‌లో నమోదు చేయాలని, గిరిజన గురుకులాల కార్యదర్శి శరత్ ఆదేశించారు. సంబంధితాధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతిరోజు విధిగా పౌష్టికాహారం అందించాల్సిందేనని స్పష్టం చేశారు. హాస్టళ్లలోని చిన్నారులు అనారోగ్యం బారిన పడకుండా పరిశుభ్రమైన ఆహారం మాత్రమే అందించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధితాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తక్కువ సిబ్బంది ఉన్నచోట ప్రభుత్వం అనుమతించిన పరిమితికి లోబడి కొత్త వారిని నియమించుకోవాలని సూచించారు. సమావేశంలో గిరిజన సంక్షేమం, అభివృద్ధి శాఖ అధికారులతో పాటు సంక్షేమ వసతిగృహాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపిక్ డే రన్ విజయవంతం చేయాలి

కొత్తపల్లి, జూన్ 18 : 39వ ఒలింపిక్ డేను పురస్కరించుకొని ఈనెల 20న ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, కరీంనగర్ జిల్లా క్రీడలు, యువజన శాఖ ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్ నిర్వహించనున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి వి. శ్రీనివాస్‌గౌడ్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం నుంచి మొదలై భగత్‌నగర్, కలెక్టరేట్ మీదుగా గీతాభవన్‌కు అక్కడి నుంచి తిరిగి అంబేద్కర్ స్టేడియం వరకు ఈ రన్ కొనసాగుతుందని తెలిపారు. అన్ని వర్గాల వారు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఒలింపిక్ డే రన్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రైవేటు పీఈటీల సంఘం అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీధర్ గౌడ్, దారం గౌతమ్ రెడ్డి, కోశాధికారి కంకటి అనూప్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జీనియస్ చెస్ అకాడమీలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు బొల్లి మహేశ్, సంయుక్త కార్యదర్శి శివ, గౌరవాధ్యక్షుడు కొలిపాక లక్ష్మీ నారాయణ, మహిళా విభాగం కన్వీనర్ పుష్పలతతో పాటు పలువురు పీఈటీలు పాల్గొన్నారు.

## కత్తితో యువకుడి హల్‌చల్ : సోదరుడిపై దాడికి యత్నం

జమ్మికుంట, జూన్ 18: పట్టణ నడిబొడ్డులో ఓ వర్గానికి చెందిన యువకుడు కొబ్బరి బొండాలు కొట్టే కత్తితో హల్‌చల్ చేయడం జమ్మికుంటలో కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని ఫ్యూజ్ ఆఫ్ కాల్ సమీపంలోని ఆర్వోబీ కింద ఓ కుటుంబం హోటల్ పెట్టి నడుపుతున్నది. అయితే.. ఏమైందో ఏమో తెలియదు కానీ, ఆ కుటుంబంలోని అన్నదమ్ముల మధ్య ఇటీవల విభేదాలు తలెత్తాయి. ఒకరిపై ఒకరు కక్షలు పెట్టుకున్నట్లు సమాచారం. బుధవారం అన్నదమ్ముల్లో ఒకరు కొబ్బరి బొండాలు కొట్టే కత్తితో హోటల్ వద్దకు వచ్చాడు. సోదరుడిపై దాడికి యత్నించాడు. ఒకరిపై ఒకరు కలియబడి, కొట్టుకున్నారు. అక్కడే ఉన్న స్థానికులు వారిని అడ్డుకున్నారు. కత్తిని తొలగించి, వివాదం సద్దుమణిగేలా చేశారు. స్థానికులు అడ్డుకోకుంటే.. ప్రాణ నష్టం జరిగేదని చర్చ జరుగుతున్నది. ఇంతా జరిగినా పోలీసులు అటు వైపు కన్నెత్తి చూడలేదని తెలిసింది. పరస్పర దాడుల్లో ఒకరికి గాయాలైనట్లు చెబుతున్నారు. కాగా, ఇరువర్గాలు పోలీసు స్టేషన్‌కు వెళ్లినట్లు సమాచారం.

అమ్మబడును
స్కూల్ ఫర్నీచర్ అమ్మబడును
1. డబుల్ కాట్స్
2. క్లాస్ ఫర్నీచర్
3. Desks
Contact: VINOD RAO
98855 92211

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా సర్దార్ని ఇందర్‌జీత్‌కౌర్, W/o. సర్దార్ భగవాన్ సింగ్, R/o. సిఖ్‌వాడి, కరీంనగర్ గారు మార్టిగేజ్ లోను నిమిత్తము కరీంనగర్‌లోని సిఖ్‌వాడిలో 38.67 చ.గ.లలోని RCC ఇల్లు నెం 2-6-85 గల దానిని PIRAMIL CAPITAL & HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ సర్దార్ని ఇందర్‌జీత్‌కౌర్ గారు ఇట్టి ప్రాపర్టీని 1) బల్దేవ్ సింగ్, S/o. కీ।।శే।। సర్దార్ రూప్‌సింగ్, 2) బంజర్‌దార్ బల్వీందర్ సింగ్, S/o. బల్‌దేవ్‌సింగ్, 3) సర్దార్ని కిరణ్‌కౌర్, W/o. కీ।।శే।। సర్దార్ గుర్‌దీప్ సింగ్, 4) సర్దార్ని యశ్వంత్‌కౌర్, D/o. కీ।।శే।। సర్దార్ గుర్‌దీప్ సింగ్, 5) సర్దార్ని సురేందర్ కౌర్, D/o. కీ।।శే।। సర్దార్ గుర్‌దీప్ సింగ్, అందరి నివాసం: సిఖ్‌వాడి, కరీంనగర్ గార్ల నుండి రిజిస్టర్డ్ రిలీజ్ డీడ్ నెం. 8853/2023 ద్వారా పొందియున్నారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు రిజిస్టర్డ్ గిఫ్ట్‌డీడ్ నెం. 10656/2012 మరియు రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ నెం. 6852/2013 గల దస్తావేజులు పోయినవని సర్దార్ని ఇందర్‌జీత్ కౌర్ గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంట్లపై లేదా తనఖా పెడుతున్న ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేనిచో ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో పిరమల్ కేపిటల్ & హౌజింగ్ ఫైనాన్స్ లి।। కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడు కాగలరు.
ఇట్లు: సం/- సాన చంద్రమోహన్ అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777, 9141499999.

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
★Javvaji Haneesh Goud, S/o Javvaji Prashanth H.No. 5-10 R/o Dharmaram Konaraopet mandal, Rajanna Sircilla Dist. My Son name is changing from Javvaji Haneesh Goud to Javvaji Haneesh Rudra.
NTK-0000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

## 'సీలింగ్ భూమిని కాపాడండి'

రామడుగు, జూన్18 : దేశరాజ్‌పల్లిలోని సర్వే నంబర్ 407/2 సీలింగ్ భూమిని కాపాడాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ రాజేశ్వరికి పలువురు గ్రామస్తులు వినతి పత్రం అందించారు. దేశరాజ్‌పల్లిలో బుధవారం రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయగా, గ్రామంలోని సర్వే నంబర్ 407/2 సీలింగ్ భూమిని కొందరు కబ్జాచేసి అక్రమంగా పట్టాపొందారని తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. సంబంధిత దస్త్రాలను రద్దు చేయాలని మాజీ సర్పంచ్ కోల రమేశ్, మాజీ ఎంపీటీసీ వంచ మహేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎల్కపల్లి లచ్చయ్య, మాజీ ఎంపీటీసీ దొబ్బల మధు, అమిరిశెట్టి సుధాకర్, కంకణాల ఆనందం, ఎడమ దామోదర్‌రెడ్డి తదితరులు తహసీల్దార్‌ను కోరారు.

## రైతులకు కలుపు మందుల పంపిణీ

రామడుగు, జూన్18 : దేశరాజ్‌పల్లి రైతు వేదికలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ఆధ్వర్యంలో అఖిల భారత మొక్కజొన్న సమన్వయ పరిశోధన కేంద్రం సౌజన్యంతో బుధవారం జీరో టిల్లేజి మక్క క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జీరో టిల్లేజి (నేరుగా విత్తే) పద్ధతిలో మక్క సాగు చేపట్టిన రైతులకు జాతీయ ఆహార భద్రత మిషన్ ఆర్థిక సహకారంతో కలుపు మందులను డీఏవో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఉచితంగా అందించారు. వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా.జి.ఉషారాణి మక్క రకాలు, సాగు విధానాన్ని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డా.పి. మధూకర్‌రావు, ఏవో త్రివేదిక, ఏఈవోలు రమేశ్, సంపత్, సుమారు 150 మంది రైతులు పాల్గొన్నారు.

## పెండ్యాలకు పెన్షనర్ల సన్మానం

కలెక్టరేట్, జూన్ 18 : రక్తదాతలను ప్రోత్సహించి, రక్తాన్ని సేకరించడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న విశ్రాంత తహసీల్దార్ కేశవరెడ్డిని విశ్రాంత ఉద్యోగుల సంఘం, వయోవృద్ధుల సంక్షేమ సంఘం, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. నగరంలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు విశ్రాంత ఉద్యోగులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా కేశవరెడ్డి ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. అంతర్జాతీయ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా రక్తదాతల ఉత్తమ ప్రోత్సాహకుడిగా ప్రశంసా పత్రం అందుకోవడం అభినందనీయమన్నారు.


## సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, జూన్ 18: కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జూలై 9న దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ముకుందరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని యూనియన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్మిక హక్కులను ఐక్య పోరాటాలతో కాపాడుకోవాలన్నారు. దేశ వ్యాప్త సమ్మెలో అన్నికార్మిక సంఘాలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో నాయకులు రాజయ్య, రవీందర్, తిరుపతి, రవి పాల్గొన్నారు.

## తల్లి జన్మనిస్తే.. యోగా పునర్జన్మనిస్తుంది

కొత్తపల్లి, జూన్ 18 : ప్రస్తుత కాలంలో యోగాను ప్రతి ఒక్కరు వారి దైనందిన కార్యక్రమంలో భాగంగా చేసుకోవాలని, తల్లి జన్మనిస్తే యోగా పునర్జన్మనిస్తుందని ప్రముఖ డైటీషియన్ దీప్తి సూచించారు. ఈనెల 21న యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం దీప్తి లైఫ్‌స్టైల్ స్టూడియోలో ఏర్పాటు చేసిన విలేకరుల సమేవేశంలో మాట్లాడారు. యోగా ద్వారా మానసిక ధైర్యంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందని, ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. బహుళ ప్రయోజనాలు అందించే యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు.

## ముకాస జిల్లా ప్రధాన కార్యదర్శికి సత్కారం



రవీందర్‌కు స్వీట్ తినిపిస్తున్న మున్నూరుకాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్

విద్యానగర్, జూన్ 18: మున్నూరు కాపు సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం మంకమ్మతోటలోని మీ కోసం కార్యాలయంలో కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, జిల్లా సమన్వయకర్త బొల్లం లింగమూర్తి, నాయకులు కొత్త అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 77 దరఖాస్తులు

శంకరపట్నం, జూన్ 18: మండలంలోని కొత్తగట్టు గ్రామంలో భూ భారతి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి పలు భూ సమస్యలపై 77 దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ కె. సురేఖ తెలిపారు. గురువారం కేశవపట్నంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## 'ఎం ఫార్మసీ' ఫలితాలు విడుదల

కమాన్ చౌరస్తా, జూన్ 18 : శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ఏప్రిల్ 2025లో నిర్వహించిన ఎం ఫార్మసీ, ఒకటి, మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను బుధవారం శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ విడుదల చేశారు. పరీక్షల ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్ www.satavahana. ac.in లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

***ఎల్ఎల్‌బీ మూడో సెమిస్టర్..***

ఎస్‌యూ పరిధిలో 2025 ఏప్రిల్‌లో నిర్వహించిన ఎల్ఎల్‌బీ మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను బుధవారం శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డీ సురేశ్ కుమార్ విడుదల చేశారు. పరీక్షల ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్ www. satavahana.ac.in లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

***పీజీ పరీక్ష..***

ఎస్‌యూ పరిధిలో గత జనవరి, ఫిబ్రవరిలో జరిగిన ఎమ్మెస్సీ కెమిస్ట్రీ ఒకటి, మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను బుధవారం విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డీ సురేశ్ కుమార్ విడుదల చేశారు. పరీక్షల ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్ www.satavahana.ac.inలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## విద్య పేరిట నిలువుదోపిడీ

హుజూరాబాద్ టౌన్, జూన్ 18: హుజూరాబాద్‌లో పలు విద్యాసంస్థలు కార్పొరేట్ విద్య పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయని బీఆర్ఎస్వీ టౌన్ ప్రెసిడెంట్ విడపు అనురాగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్మిషన్ ఫీజు, బుక్స్, యూనిఫాం, ట్యూషన్ ఫీజు అని అధిక మొత్తంలో వసూలు చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు భేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్నారని, ఇంత జరుగుతున్నా ప్రభుత్వం, విద్యా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే విద్యాశాఖ తగిన చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. అధికారులు స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తాగుడుకు బానిసై ఆత్మహత్య

శంకరపట్నం, జూన్ 18: మండలంలోని మెట్‌పల్లి గ్రామంలో క్యాదాసి వీరస్వామి (43) తాగుడు వ్యసనానికి బానిసై బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూలి పనులు చేసే వీరస్వామి ఇటీవల తాగుడుకు బానిసై రోజూ తాగి ఇంటికి వచ్చేవాడు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న వీరస్వామి బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడికి భార్య వనమాల, కూతురు స్వాతి, మూడు సంవత్సరాల కుమారుడు రోహిత్ ఉన్నారు. వనమాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

***పురుగుల మందు తాగి..***

సైదాపూర్, జూన్ 18: ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గాజుల మొగిలయ్య(78) పురుగుల మందు తాగి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## కాలువలో దూకి ఆత్మహత్యాయత్నం

హుజూరాబాద్ టౌన్, జూన్ 18: పట్టణ సమీపంలోని బోర్నపల్లి రోడ్డులో గల కాకతీయ కాలువలో బుధవారం శివరాత్రి సైదులు అనే వ్యక్తి ఆత్మహత్యకు యత్నించారు. స్థానికుల కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన శివరాత్రి సైదులు కొన్నేండ్ల క్రితం ఉపాధికోసం కుటుంబ సభ్యులతో కలిసి హుజూరాబాద్‌కు వచ్చాడు. కుటుంబ గొడవలతో మనస్తాపానికి గురైన సైదులు, సమీపంలో ఉన్న కాకతీయ కాలువలో దూకాడు. గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి వచ్చి సైదులును బయటికి తీసి, చికిత్స కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాలువలో నీరు ఎక్కువగా లేకపోవడంతో ఎలాంటి ప్రాణపాయం జరుగలేదు.

## బీమా చెక్కు అందజేత

గంగాధర, జూన్ 18: కురిక్యాల గ్రామానికి చెందిన ఒగ్గరి ప్రశాంత్ అనే యువకుడు ఏప్రిల్ నెలలో కరెంట్ షాక్‌తో మరణించాడు. గతంలోనే ప్రశాంత్ గంగాధర ఎస్‌బీఐలో జనరల్ ఇన్సూరెన్స్ చేయగా, ప్రమాద బీమా కింద బాధిత కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం మంజూరైంది. ఈ మేరకు చెక్కును ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ వెంకటేశ్ బుధవారం ప్రశాంత్ కుటుంబానికి అందజేశారు. ఇక్కడ బ్యాంకు అధికారులు వంశీధర్, ప్రసాద్ కోసరి, కిరణ్‌రెడ్డి, రాజు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు ఉన్నారు.

## ఏఎంసీ పాలకవర్గ సమావేశం

జమ్మికుంట, జూన్ 18: వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం అధ్యక్షతన పట్టణంలోని కాటన్ మార్కెట్ యార్డులో జరిగింది. మార్కెట్ కార్యదర్శి మల్లేశం మార్కెట్‌కు సంబంధించిన అభివృద్ధి పనులు, ఎజెండా అంశాలను చదివి వినిపించారు. అందులో గత మూడు నెలల ఆదాయ, వ్యయాలను సమీక్షించారు. వావిలాల మార్కెట్ యార్డులో 5వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీగల గోదాము ఎస్టిమేషన్, స్టడీ టూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లో సబ్ యార్డు, మండల గోదాముల నిర్మాణం, స్థల సేకరణ, యార్డు పరిధిలోని మండలాల్లో అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, తదితర అంశాలపై చర్చించారు. పలు నిర్ణయాలపై ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. సమావేశంలో మార్కెట్ అధికారులతో పాటు వైస్ చైర్మన్, డైరెక్టర్లు, పాల్గొన్నారు.

## అటవీ అధికారులకు నెమలి అప్పగింత

కొత్తపల్లి, జూన్ 18 : లక్ష్మీపూర్ గ్రామంలో విద్యుత్ షాక్‌తో నెమలి అస్వస్థతకు గురికాగా. కొత్తపల్లి పోలీసులు రక్షించి అటవీ అధికారులకు అప్పగించారు. కరెంట్ తీగలకు తగిలి నెమలి కిందపడ్డ సమాచారం అందిన వెంటనే ఎస్ఐ సాంబమూర్తి సిబ్బందితో అక్కడికి వెళ్లి నెమలిని రక్షించారు.

## నూతన ఎస్ఐగా కట్కూరి శేఖర్ రెడ్డి

శంకరపట్నం, జూన్ 18: కేశవపట్నం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా కట్కూరి శేఖర్ రెడ్డి బుధవారం విధుల్లో చేరారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పని చేసిన శేఖర్ రెడ్డి సాధారణ బదిలీలో భాగంగా శంకరపట్నం వచ్చారు. ఇప్పటి వరకు కేశవపట్నం ఎస్ఐగా పని చేస్తున్న కొత్తపల్లి రవిని సీపీ గౌష్ ఆలం ప్రస్తుతం వీఆర్‌లో ఉంచినట్లు సమాచారం.

## వ్యసనాలకు బానిసలు కావద్దు

గంగాధర/తిమ్మాపూర్, జూన్ 18 : యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు బానిలసై బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని గంగాధర, ఎల్ఎండీ ఎస్ఐలు వంశీకృష్ణ, శ్రీకాంత్ సూచించారు. బుధవారం గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి నరేంద్ర పాఠశాలలో, తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో నరేంద్ర పాఠశాల యాజమాన్యం, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు గడువు 20

ఇల్లందకుంట, జూన్ 18: ఈ నెం 20లోగా రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని ఏవో సూర్యనారాయణ తెలిపారు. బుధవారం ఏవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కొత్తగా ఈనెల 5లోపు పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంక్ ఖాతా, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు, మొబైల్ నంబర్‌తో వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని చెప్పారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు మళ్లీ చేయాల్సిన అవసరం లేదన్నారు. ఇక్కడ ఏఈవోలు రాకేశ్, సంపత్, మమత తదితరులు ఉన్నారు.

## 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్' నోటిఫికేషన్ విడుదల

జమ్మికుంట, జూన్18: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి సంబంధించిన డిగ్రీ దూరవిద్య బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ రమేశ్, దూరవిద్య కో-ఆర్డినేటర్ రాజేంద్రం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలకు ఆగస్టు 13 లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాలని, పూర్తి సమాచారం కోసం 7382929775లో సంప్రదించాలని సూచించారు.


## రోడ్డును పునరుద్ధరించాలని వినతి

హుజూరాబాద్ టౌన్, జూన్ 18: ఆర్టీసీ డిపోకు ఆనుకొని ఉన్న రోడ్డును తిరిగి పునరుద్ధరించాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు కాకతీయ కాలనీవాసులు బుధవారం వినతిపత్రం అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా తాము రాకపోకలు సాగిస్తున్న ఆర్టీసీ బస్ డిపో పక్కన ఉన్న రోడ్డుపై ఇటీవల ఆర్టీసీ అధికారులు కందకం తవ్వించారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. రోజువారీ పనులకు వేరే మార్గంలో చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కమిషనర్ స్పందించి తమ సమస్యను ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఫోన్ ద్వారా వివరించారని, డీఎం గురువారం రోడ్డు పునరుద్ధరణ పనులకు హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు. కార్యక్రమంలో పాకాల రవీందర్ రెడ్డి, రమణారెడ్డి, శ్యామ్, కొలిపాక నవీన్, అమరేందర్ రెడ్డి, రఘు చారి, ప్రశాంత్, తిరుపతి రావు, శ్రీనివాస్, విప్లవ్, సుమన్ పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

గంగాధర/ వీణవంక, జూన్ 18: తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం బుధవారం గంగాధర జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. ఎంఈవో ప్రభాకర్‌రావు, ఎస్‌జీఎఫ్ కన్వీనర్ బాబు శ్రీనివాస్, పీఈటీలు పర్యవేక్షించారు. అలాగే వీణవంక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగిన ఎంపిక పోటీల్లో మొత్తం 20 మంది విద్యార్థులు పాల్గొనగా, నలుగురు జిల్లా స్థాయికి ఎంపికయినట్లు ఎంఈవో ఎస్.శోభారాణి తెలిపారు.

## అల్ఫోర్స్ విద్యార్థినులకు హార్విన్ టెక్నాలజీస్‌లో ఉద్యోగాలు



ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులతో కరస్పాండెంట్

కమాన్‌చౌరస్తా, జూన్ 18: అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 15న హార్విన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఇంటర్వ్యూలు నిర్వహించగా, 19 మంది విద్యార్థినులు బిజినెస్ డెవలప్‌మెంట్ ప్రాసెస్ అసోసియేట్‌గా ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి తెలిపారు. వీరికి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వివేక్, రామకృష్ణ, వైష్ణవి పాల్గొన్నారు.

## ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్‌లో పారమిత విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న పారమిత విద్యాసంస్థల యాజమాన్యం

కమాన్‌చౌరస్తా, జూన్ 18: ఇటీవల జరిగిన ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్(ఐ.టి..ఓ)లో స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపారు. గణితంలో కె.అగస్త్య విశ్రుత్ (9వ తరగతి) రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించి నగదు బహుమతి గెలుపొందగా, జి.ఆరుష్ రెడ్డి (6వ తరగతి), సాయిరిశిత్ జె. (8వ తరగతి) అత్యుత్తమ ప్రతిభను చూపి ప్రశంసా పత్రాలు, మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ వివరించారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, టి.ఎస్.వి. రమణ, హన్మంతరావు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడితోపాటు కోఆర్డినేటర్లు రాము, నాగరాజు, గణిత ఉపాధ్యాయులు వీరలక్ష్మి, ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని వినతి

హుజూరాబాద్ టౌన్, జూన్ 18: హుజూరాబాద్‌లో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని హుజూరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యతిపతి అరుణ్ కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని హైకోర్టులో జిల్లా పోర్ట్ పోలియో జడ్జి, హైకోర్టు జస్టిస్ కే లక్ష్మణ్‌కు హుజూరాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అరుణ్ మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న జూనియర్ సివిల్ జడ్జి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. దీనిపై, జడ్జి సానుకూలంగా స్పందించారని, ప్రతిపాదనలను చీఫ్ జస్టిస్‌కు పంపించేందుకు హామీ ఇచ్చినట్లుగా ఆయన తెలిపారు. అలాగే, జడ్జిని హుజూరాబాద్ కోర్టుకు రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల రమేశ్, ఉపాధ్యక్షుడు నూతల శ్రీనివాస్, ప్రధాన సలహాదారు అందె వెంకటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది కట్టంగూరి బుచ్చి రెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

గంగాధర, జూన్ 18: మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో రాము సూచించారు. మండలంలోని గర్శకుర్తిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా 8 చొప్పున ఇసుక కూపన్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ఎంపీవో గౌరి రమేశ్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.